## డీవీఈఓకు అభినందన

**విశాలాంధ్ర-గుంటూరు :** రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా డీవీఈఓ జె.పద్మను గుంటూరు జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ సెక్రటరీ జి.కోటేశ్వరి, అసిస్టెంట్ సెక్రటరీ వై.ఉదయ్ భాస్కర్‌లు గురువారం గుంటూరులోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

## జాగర్లమూడిలో పొలాల సర్వే

**విశాలాంధ్ర, తెనాలి :** సంగంజాగర్లమూడిలో పొలాల సర్వే గురువారం జరిగింది. వైఎస్సార్ జగనన్న భూరక్ష పథకం ద్వారా పొలాలను సర్వే చేయించి హద్దురాళ్ళను ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు అండగా నిలుస్తుందన్నారు. రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని చెప్పారు. రైతు లేనిదే రాజ్యం లేదని, సుఖమయ జీవితం గడపాలని వారికి వైఎస్సార్ సిపి అన్ని విధాలుగా తోడ్పాటునిస్తుందని తెలిపారు. రైతులు సకాలంలో పొలం పనులు నిర్వహించి పంటలు పండించి ప్రజల ఆకలి తీరుస్తున్నారని అటువంటి రైతు దేశానికి వెన్నెముక కాబట్టి రైతులకు అందరూ అండదండలుగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు ప్రియదర్శిని కళాశాలలో జాబ్ మేళా

**విశాలాంధ్ర-వట్టిచెరుకూరు :** మండల పరిధి 5వ మైలు వద్ద పుల్లడిగుంటలోని ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కిరణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజీఐ, టెక్నో టాస్క్, ఫ్లక్స్ టెక్, బుక్ ఎక్సర్ట్, ఆటో టాస్క్ హీరో, ఇన్నోవ్ వన్, జోయాలుక్కాస్, అపెక్స్, ది ముత్తూట్ గ్రూప్, అపోలో, జయలక్ష్మి, వామని, ఐసీఐసీఐ బ్యాంక్, వరుణ్ మోటార్స్, బిగ్ బాస్కెట్, ఫ్లిప్కార్ట్, హెటిరో, ఆటో సెన్స్, ఫోర్డ్ వంటి 24 రకాల కంపెనీలు ఉద్యోగమేళాలో పాల్గొననున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా టెన్త్, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిప్లొమా కోర్సులు, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల చైర్మన్ చందు రామారావు కోరారు. వివరాలకు 6304292828, 7893789361, 9908245123 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

## పార్టీ కోసం పని చేస్తా

**విశాలాంధ్ర-గుంటూరు :** నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వింగ్ నేషనల్ వైస్ ఛైర్మన్‌గా మరోసారి తనను నియమించినందుకు ఎన్‌సీపీ మైనార్టీ విభాగం నేషనల్ ఛైర్మన్ శిరాజ్ మెహ్ది సాబ్‌కు జమీల్ అహ్మద్ బేగ్ ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన ఎన్‌సీపీ మైనార్టీ వింగ్ ఆఫీస్ బేరర్‌గా తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో పార్టీ కోసం మరింతగా కష్టపడి పనిచేస్తానని, పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తానన్నారు. అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి, మైనార్టీ వర్గాల అభివృద్ధికి కృషిచేస్తానని అహ్మద్ బేగ్ తెలిపారు.

## వరద హెచ్చరిక

**విశాలాంధ్ర-తెనాలి :** ప్రకాశం బ్యారేజి పరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా 3 ఇన్‌ఫ్లోలు వేగంగా పెరిగి దాదాపు 16500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రస్తుతం కాలువలకు 13500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజి దిగువకు నీటిని విడుదల చేయాల్సిన అవసరం ఉంది, ప్రకాశం బ్యారేజీ క్రెస్ట్ గేట్లను ఈ నెల 6వ తేదీ రాత్రి 11 గంటల తర్వాత ఎప్పుడైనా తెరవవచ్చు మరియు డిశ్చార్జి దాదాపు 3000 నుండి 4000 క్యూసెక్కులు లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుంది. కావున ప్రకాశం బ్యారేజి దిగువన ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రివర్ కన్జర్వేటర్ & ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణా సెంట్రల్ డివిజన్, విజయవాడ వారు కోరారని సబ్‌కలెక్టర్ కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## శోభారాణి నియామకంపై హర్షం

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన గుంటూరు ఐపీఎం రీజనల్ ల్యాబొరేటరీకి రీజనల్ ల్యాబొరేటరీ సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్‌గా, గుంటూరు రీజనల్ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ జి.శోభారాణిని ప్రభుత్వం నియమించడం ఆనందదాయకమని ఆంధ్రప్రదేశ్ ఐపీఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ ఐపీఎం ఉద్యోగుల సంఘం నాయకులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు. డాక్టర్ శోభారాణిని కలిసిన వారిలో ఐపీఎం కార్యాలయ ఉద్యోగులు, అధికారురు డాక్టర్ సిరాజుద్దీన్ ఖాన్, డాక్టర్ శారద, జె.విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, జూనియర్ ఎనలిస్టులు కె జయప్రకాష్, జె.జయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ ఎన్.భాస్కరరావు, శాంపుల్ టేకర్ వి.శివకుమార్, కె.వాణి, కె.కళ్యాణి రాజశేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**విశాలాంధ్ర-తాడికొండ:** నియోజకవర్గంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ కోరారు. గుంటూరు నగరంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో పంచాయతీరాజ్ నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పనులపై సమీక్షించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ పనులు జరుగుతున్నాయి ఏ మేరకు పూర్తయ్యాయి వాటి వివరాలను సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు . ఇంకా ప్రారంభానికి నోచుకోని పనులను త్వరితగతన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## భవిష్యత్తుకు చంద్రబాబు బాటలు : కోవెలమూడి

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** విభజన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక లోటును అధిగమించి రాష్ట్రాన్ని గాడినపెడుతున్న సమయంలో, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సర్వనాశనం చేసారని, ఇన్ని అవాంతరాలను అధిగమించి భావితరాల భవిష్యత్తుకు చంద్రబాబు బాటలు వేయనున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) తెలిపారు. గురువారం గుంటూరు 23వ డివిజన్‌లో అధ్యక్షుడు లామ్ వర్ధన్ రావు, క్లస్టర్ ఇంచార్జి చింతకాయల రామారావు, పరిశీలకులు కనకాచారి అధ్యక్షతన "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ లోని ప్రజలకు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు చేకూరే లబ్ధిని వివరిస్తూ, చంద్రబాబు సంతకంతో కూడిన బాండ్ పత్రాన్ని అందజేసారు. కార్యక్రమంలో లామ్ వర్ధన్ రావు, చింతకాయల రామారావు, పరిశీలకులు కనకాచారి, గంధంచలపతి రావు, గంటా పెద్దఅబ్బాయి, లామ్ నవమీ, టైలర్ బుజ్జి, యాకోబు, రాజీవ్ ఆనంద్, ఖాసీం సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి: మంత్రి

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** ప్రస్తుతం వర్షాభావం, ప్రాజెక్టు జలశయాల్లో నీటినిల్వలు గతం కంటే భిన్నంగా తక్కువగా ఉండటం వలన జిల్లాలో నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టు పరిధిలోని రైతులు ఆరుతడి పంటలు, నీటి మీద తక్కువ భారం పడే పంటలు వేసుకోవాలని, వరి పంటను సాగు చేయకపోవటం మంచిదని రైతులను కోరుతున్నామని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన జిల్లా 46వ నీటిపారుదల సలహా మండలి, వ్యవసాయ సలహా మండలి సమావేశంలో వకలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంత రావు, చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి మంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నాగాగర్జునసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలకు సంబంధించి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో వర్షాలు పడి శ్రీశైలం ప్రాజెక్టుకు, నాగార్జున సాగర్‌కు ఇన్ ఫ్లో పెరిగితే అనుకున్న స్థాయిలో నీటిని విడుదల చేయటం సాధ్యపడుతుందని, లేకపోతే ఇప్పుడున్న పరిస్థితుల్లో పుష్కలంగా నీరు ఇచ్చే పరిస్థితి లేదన్న అంశాన్ని ప్రజలు, రైతులు గమనించాలన్నారు. వాతావరణ శాస్త్రవేత్తలు భవిష్యత్తులో వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతున్నందున ఆశించిన స్థాయిలో వర్షాలు పడితే అందరికి సాగు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకునే దిశగా నీటి యాజమాన్య పద్ధతులను రైతులు, అధికారులు పాటించాలని, నీటిని వృథా చేయరాదన్నారు. నీటి యాజమాన్య పద్ధతులను సక్రమంగా చేసుకోవటానికి సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతు ప్రతినిధులు ఇచ్చిన సలహాలు, సూచనలపై పూర్తి స్థాయిలో సమీక్షించి చర్చించటం జరిగిందన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వర రావు, నాగార్జున సాగర్ ఎస్.ఈ మోహిద్దిన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారి రవీందర్, ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు చర్యలు

- 15 లోపు పోలింగ్ స్టేషన్ల రేషన్‌లైజేషన్
- కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

**విశాలాంధ్ర-గుంటూరు :** జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో ఇంటింటికి ఓటరు కార్డుల వెరిఫికేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎస్పీ తరపున చిరుతనగండ్ల వాసు(గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్), బీజేపీ తరుపున రాచమల్లు భాస్కరరావు(జిల్లా జనరల్ సెక్రటరీ), టీడీపీ తరుపున నాయుడు ఓంకార్ (ప్రచార కార్యదర్శి), వైసీపీ అత్తోట జోసఫ్ కుమార్(రాష్ట్ర సెక్రటరీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటికి ఓటరు కార్డు వెరిఫికేషన్, ఎస్ఎస్ఆర్ 2024కు సంబంధించిన అన్ని ప్రక్రియలు పారదర్శకంగా, సక్రమంగా నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు జిల్లా ఎన్నికల అధికారిగా తొలగించిన ఓట్లను నియోజకవర్గాల్లో ర్యాండమ్‌గా పరిశీలించామని తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారమే క్షేత్రస్థాయిలో అధికారులు వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే ఈఆర్వోలు ఓట్లు తొలగింపు దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిసిందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఇంటింటికి ఓటరు కార్డు వెరిఫికేషన్ ప్రక్రియ క్షేత్రస్థాయిలో పూర్తి అయ్యిందని, రీవెరిఫికేషన్ కూడా పూర్తయిందన్నారు. పోలింగ్ స్టేషన్ల రేషన్‌లైజేషన్ ప్రక్రియ ఈ నెల 15వ తేది లోపు పూర్తి చేసి ప్రతిపాదనలు అందించాలని ఈఆర్‌ఓలకు సూచించామన్నారు. క్లైమ్‌లకు సంబంధించి 1,77,901 దరఖాస్తులు అందాయని, అందులో 1,41,639 క్లైమ్‌లను ఈ నెల 25లోపు పరిష్కరించాలని సూచించామన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలిత, వెంకటశివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్దిరోజ, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, ఎలక్షన్ సెల్ డీటీలు పాల్గొన్నారు.

## 'చలో విజయవాడ' జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-చేబ్రోలు :** అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ దీక్ష(ప్రదర్శన, బహిరంగ సభ) జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ పిలుపునిచ్చారు. చేబ్రోలులో రామకృష్ణ అధ్యక్షతన అగ్రిగోల్డ్ బాధితుల, విలేకరుల సమావేశం గురువారం జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన తేగస్టీన్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 8 రాష్ట్రాలలో 32 లక్షల మందిని, రూ.7 వేల కోట్లు, మన రాష్ట్రంలో 19.52 లక్షల మందిని, రూ.3685 కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి పాల్పడితే, బాధితులు రోడ్డున పడితే ఏ రాజకీయ పార్టీ నాయకులు పట్టించుకోని పరిస్థితిలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సీపీఐ అండదండలతో ముప్పాళ్ళ నాగేశ్వరరావు సారథ్యంలో ఎన్నో పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఈ పోరాటాల ఫలితంగా మరణించిన 142 అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా సాధించామని తెలిపారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## సదస్సుకు చైనా గైర్హాజరుపై చర్చ

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** ప్రపంచ జీడీపీలో 85శాతం, వాణిజ్యంలో 75శాతం, జనాభాలో మూడింట రెండు వంతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాల కూటమి సదస్సులో ఇప్పటి వరకు క్రమం తప్పకుండా పాల్గొన్న చైనా అధ్యక్షులు జిన్‌పింగ్ జీ-20 సదస్సుకు రాకపోవటానికి అధ్యక్ష స్థానంలో భారతదేశం ఉండటమే కారణమని ప్రముఖ విశ్లేషకులు ఇ.చంద్రయ్య తెలిపారు. ఈ మేరకు స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'జీ-20 సదస్సు సమిష్టి ప్రకటనకు ఆటంకం-చైనా గైర్హాజరు'అనే అంశంపై గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ చైనా అధ్యక్షులు జిన్‌పింగ్ జీ-20 సమావేశాలకు గైర్హాజరు కావడమన్నది ఈ పన్నెండేళ్ళలో ఇది తొలిసారి అని, ఈ సదస్సులో జీ-20 తీసుకోబోయే నిర్ణయాలుపై చైనా గైర్హాజరు ప్రభావం ఖచ్చితంగా ఉంటుందన్నారు. తన వ్యక్తిగత హాజరుతో సదస్సులో తీసుకున్న నిర్ణయాలకు మరింత విలువ చేకూరుతుందని, భారత పాలకుల విశ్వ గురువు ప్రచారానికి ఊతం దక్కుతుందని అనుకుని ఉండొచ్చన్నారు. ఈ చర్చలో కొండా శివరామిరెడ్డి, ఏపీ లాయర్ల ఫోరం కన్వీనర్ హరి, సింగరయ్య, వెంకటరత్నం, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సేంద్రియ వ్యవసాయ సమాఖ్యకు బహుమతి

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** అత్తలూరు పాలెం సేంద్రీయ వ్యవసాయ సమాఖ్యకు సేంద్రీయ ఉత్పత్తుల వ్యాపారంలో సాధించిన ప్రగతికి గుర్తుగా సేంద్రీయ రైతుల సమాఖ్య వ్యాపార విభాగంలో అత్తలూరు పాలెం ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌కు జైవిక్ ఇండియా అవార్డ్స్-2023 సంవత్సరానికి గానూ ప్రథమ బహుమతి వరించింది. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల కేంద్ర మంత్రులు, జాయింట్ సెక్రటరీలు, కమిషనర్స్, డైరెక్టర్స్ వివిధ రాష్ట్రాల నుంచి హాజరైయ్యారు. ఐసీసీఓఏ ఏడీ మనోజ్ మేనన్ ఈ సదస్సును ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు. ఢిల్లీలో జరిగిన సదస్సులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అత్తలూరు సేంద్రీయ రైతు సమాఖ్య తరుపున శివ శంకర్ లోతేటి (ఐఏఎస్ చైర్మన్), మేనేజింగ్ డైరెక్టర్ నూతలపాటి సురేంద్ర బాబు పాల్గొని అవార్డును అందుకున్నారు.

## కాశయ్యను పరామర్శించిన రాజధాని రైతులు

**విశాలాంధ్ర-తాడేపల్లి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకి ఫ్యాక్చైర్ అయి ఆపరేషన్ చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ నాయకులు ప్రజా నాట్యమండలి కళాకారుడు అయిన కంచర్ల కాశయ్యను గురువారం అమరావతి రాజధాని రైతులు ఆవుల రవి కిరణ్, ఈలప్రోలు శ్రీనివాసరావు, ఈపూరి పెద్దబ్బాయి, రవిబాబు, కిషోర్ కుమార్, పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బస్సు యాత్ర ముగింపు సభకు తరలిన సీపీఐ శ్రేణులు

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** ఈ నెల 8న తిరుపతి నగరంలో జరిగే సీపీఐ బస్సు యాత్ర ముగింపు ప్రజా ప్రదర్శన ర్యాలీ, బహిరంగ సభలో పాల్గొనేందుకు గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో సీపీఐ శ్రేణులు తరలివెళ్లారు. కోట మాల్యాద్రి జెండా ఊపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 'రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి..' అంటూ ఆగస్టు 17వ తేదీన విశాఖ ఉక్కునగరం నుండి బయలుదేరిన సీపీఐ బస్సు యాత్ర వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ ఈ నెల 8వ తేదీన తిరుపతి నగరంలో ముగుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగే ప్రజా ప్రదర్శన., బహిరంగ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అలాగే వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమా నికి సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చల్లా మరియదాసు, చిన్న పోతుల విజయ్ కుమార్, మున్నా, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, ఆకేటి రామచంద్రుడు, నగర కౌన్సిల్ సభ్యులు తదితరులు ప్రయాణమై రైలులో బయలుదేరి వెళ్లారు.

## జనసేన క్యాంపెయిన్ పోస్టర్ల ఆవిష్కరణ

**విశాలాంధ్ర-తెనాలి :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమేనని, చట్టసభల్లోకి తమ తరుపున ఎవరిని పంపించాలనే నిర్ణయం ఓటుపైనే ఆధారపడి ఉంటుందని జనసేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో నాలుగు లక్షల మంది యువత కొత్త ఓటర్లుగా నయోదయ్యారని, వారంతా మొదటి ఓటును తమ భవిష్యత్తును బంగారుమయం చేసే జనసేనపార్టీకి వేస్తారని అశిస్తున్నామన్నారు. యువతలో చైతన్యం నింపేలా జనసేనపార్టీ రాష్ట్రవ్యాప్త క్యాంపెయిన్‌ను నేటి నుండి మొదలు పెట్టనుందని చెప్పారు. తెనాలి నియోజక వర్గంలో గురువారం నా మొదటి ఓటు జనసేన పార్టీకే అనే క్యాంపైన్ పోస్టర్లను కళాశాల విద్యార్థులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. విద్యార్థులతో మాట్లాడి ఓటు నమోదు చేసుకున్నారా అని ఆరా తీసి, మొదటి ఓటును జనసేన పార్టీకి వేసి మీ బలమైన సహకారం అందించాలని కోరారు. భవిష్యత్తు తరాల గురించి ఎంతో ఉన్నతమైన ఆలోచన చేసే పవన్‌కళ్యాణ్ అడుగుజాడలు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అలాంటి నాయకుడికి యువతరం అండగా నిలబడాలని కోరారు. పార్టీ కార్యకర్తలు, బండారు రవికాంత్, ఇస్మాయిల్ బేగ్, హరిదాసు గౌరీశంకర్, దివ్వెల మధుబాబు, యర్రు వెంకయ్య నాయుడు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌పై అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో భాగంగా నగర పాలక సంస్థ గుంటూరు నగరంలో మొక్కల పెంపకం, పర్యావరణ హిత కార్యక్రమాలకు నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ అధికారులు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు ఇంటర్నేషనల్ డే ఆఫ్ క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూ స్కైస్‌లో భాగంగా స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ పై నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నుండి హిందూ కాలేజీ జంక్షన్ వరకు ర్యాలి చేపట్టారు. ఈ సందర్భంగా ఈ.ఈ. కొండా రెడ్డి మాట్లాడుతూ నగర కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలో వాయు స్వచ్ఛతకు నగరపాలక సంస్థ నుండి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ర్యాలిలో సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, డి.ఈ.ఈ. మధు, ఏ.ఈ. దుర్గా ప్రసాద్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**విశాలాంధ్ర, తెనాలి :** పట్టణ పరిసర ప్రాంతాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెనాలి పట్టణ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ప్రబోధ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో 'చంద్రయాన్ మహోత్సవం'

**విశాలాంధ్ర-మంగళగిరి :** ఆగస్టు 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సాధించిన చారిత్రాత్మక విజయానికి ఇస్రో శాస్త్రవేత్తల కృషిని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఎయిమ్స్ మంగళగిరిలోని ఆడిటోరియంలో 'చంద్రయాన్ మహోత్సవం' నిర్వహించారు. ఈ చారిత్రాత్మక విజయం ప్రభావం అంతరిక్ష పరిశోధన, వైజ్ఞానిక రంగాలలో యువతకు అపారమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది. దీనికి సంబంధించి, బెంగుళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ డీన్ అండ్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ప్రొఫెసర్ సుధాంశు శేఖర్ మోహపాత్రని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఆయన ఫ్యాకల్టీ, రెసిడెంట్ డాక్టర్లు, ఎంబీబీఎస్, బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు, ఇతర సిబ్బందికి 'ఏరోస్పేస్ మెడిసిన్-అవకాశాలు, సవాళ్లు, భవిష్యత్తు అవకాశాలు' సంబంధించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇస్రో అంతరిక్ష పరిశోధనల చారిత్రాత్మక విజయాలు, రాకెట్ ప్రయోగాల ప్రతిరూపాలతో కూడిన కియోస్కులను వేదిక వద్ద ప్రదర్శించారు. ఎయిమ్స్ మంగళగిరి డైరెక్టర్ అండ్ సీఈవో ముఖేష్ త్రిపాఠి శాస్త్రవేత్తల విజయాన్ని కొనియాడారు. డీన్(అకడమిక్స్) డాక్టర్ శ్రీమంత కుమార్ దాష్, డీన్(పరిశోధన) డాక్టర్ దీప్తి వేపకొమ్మ, డీన్(పరీక్షలు) డాక్టర్ దేసు రామమోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినీత్ థామస్ అబ్రహం, డిప్యూటీ డైరెక్టర్(అడ్మిన్) కల్నల్ శశికాంత్ తుమ్మ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **SD SATTAR** (Old Name), S/o. **SYED MAKTUM SAHEB**, R/o. D.No.6-28, Prakash Nagar, 60 FT Road, Near Zenda Chettu, Narasaraopet, Guntur District - 522601, Andhra Pradesh, have changed my name to **SYED ABDUL SATTAR**. Hereafter my name is known as **SYED ABDUL SATTAR.**

**CHANGE OF NAME**

I, **PADMAJA SHANKAR VASIREDDY** (Old Name), W/o. (Late) **VASIREDDY UDAYA SHANKAR** , R/o. D.No.5-92-1, 8th Line, Chandramouli Nagar, Guntur - 522007, Guntur District, Andhra Pradesh, have changed my name to **VASIREDDY PADMAJA**. Hereafter my name is known as **VASIREDDY PADMAJA.**

**పాస్‌పోర్ట్ పోయినది**

గుంటూరు సిటీ, పండరీపురం, జీరో లైను కాపురస్తులు కొలగాని శ్రీనివాసరావు గారి కుమారుడు కొలగాని అజిత్ కుమార్ (సెల్ : 7993816617) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.V0990602, Date of Issue: 19/03/2021 ఒరిజినల్‌ను ది.01-09-2023న నా జిల్లా కోర్టు వద్ద జిరాక్సు తీయించుకుని గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసునకు బైకుపై వెళ్లుచుండగా ఎక్కడో పోయినది. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

**పాత పాస్‌పోర్ట్ పోయినది**

గుంటూరు సిటీ, ఎస్‌విఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్, నేతాజీనగర్, శ్రీ సృజన ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.4బి కాపురస్తులు (లేటు) ఐండ్లమూడి వెంకటేశ్వరరావు గారి కుమారుడు ఐండ్లమూడి రామ కోటేశ్వరరావు (సెల్ : 95400 36226) అను నేను నా పేరిట గల గడువు ముగిసిన పాత పాస్‌పోర్ట్ నెం.H3620860 ఒరిజినల్‌ను ది.03-09-2023న నా ఇంటి వద్ద నుండి గుజ్జనగుండ్ల సెంటర్‌లోని ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం బైకుపై ప్రయాణిస్తుండగా ఎక్కడో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

## అండర్-19 బాలబాలికల జట్ల ఎంపికలు

**విశాలాంధ్ర-గుంటూరు :** జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల జట్ల ఎంపికలు ఈ నెల 13వ తేది నుంచి జరుగనున్నాయని గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.కో టేశ్వరి తెలిపారు. షెడ్యూల్‌ను గుంటూరు డీవీఈఓ కార్యాలయంలో ఫెడరేషన్ అధ్యక్షులు జె.పద్మతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరి మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ పోటీలకు 2005 జనవరి 1వ తేది తరువాత పుట్టిన వారు అర్హులన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సంతకం, స్టాంప్, అడ్మిషన్ నెంబర్‌తో కూడిన ఎస్ఎస్‌సీ మార్క్ మెమో ఒరిజినల్‌ను తీసుకుని ఆయా కళాశాలల్లో జరిగే పోటీలకు హాజరుకావాలని కోరారు. 13న బాపట్లలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాళాశాలలో త్రోబాల్, టెన్నికాయిట్ పోటీలు, నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ వై.ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**విశాలాంధ్ర-తాడేపల్లి :** ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి మహానాడు 14వ రోడ్డులో శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం 5000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, యాదవ్ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ దానబోయిన సుందరరావు యాదవ్, ఇట్టా భాస్కర్, మండవ గోపాలరావు, చిన్నపోతుల చిన్నా, అన్నెం కుసుమ, మాలిక, శ్రీ కృష్ణ సేవా సమితి సభ్యులు బత్తుల వెంకటేశ్వర్లు, కేతిబోయిన హనుమయ్య, బత్తుల చిన్న గురవయ్య, బత్తుల శ్రీను, గుమ్మ నాగరాజు, గబ్బుగొట్టు విజయ్, ఏడుకొండలు, జానీ బ్రదర్స్, కోడి పిల్ల బాలకోటయ్య, వాకా తిరుపతయ్య, బి.శ్రీను, చల్లగాలి వెంకటేశ్వరరావు, ఆవుల ఆంజనేయులు, టంగుటూరు చెన్నయ్య, నాగ వెంకటేశ్వర్లు, దొడ్డిపాటి వెంకటేశ్వర్లు, గొరిగళ్ళ నరసింహులు, బొమ్మనపోయిన బ్రదర్స్, శ్రీకృష్ణ సేవా సమితి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు యానాదుల రాజకీయ భేరి సభ

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** యానాదుల పొలిటికల్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో యానాదుల రాజకీయ భేరి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు, ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి గిరిజన యానాదులు తరలివచ్చి విజయవంతం చేయాలని యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్లు యెందేటి వెంకటసుబ్బయ్య, కె.సి.పెంచలయ్య పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పది లక్షల జనాభా కలిగిన యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్, ఎమ్మెల్సీ ఇవ్వాలని, మైదాన ప్రాంతంలో యానాదులు ఎక్కువ కలిగిన అసెంబ్లీ స్థానాలను యానాదులకు కేటాయించాలనే ప్రధాన డిమాండ్లతో సభ నిర్వహించినట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు యానాదులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటూ మోసం చేస్తున్నాయని అన్నారు. 70 పైగా నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో యానాదులు ఉన్నారన్నారు. ఏ పార్టీ అయితే యానాదులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నామినేటెడ్ పోస్టులు ఇస్తారో వారికే మా మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో పొలిటికల్ ఫోరం నాయకులు బాపట్ల బ్రహ్మయ్య, కొమరగిరి సూరిబాబు, పొన్నూరు అంకమ్మరావు, మన్యం కోటయ్య, రాచగిరి మధు, అల్లూరు శ్రీనివా సులు, రావూరు రాజు, పుత్తూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ భగవత్ వ్యాఖ్యలు స్వాగతిస్తున్నాం..

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** సమాజంలో వివక్ష ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను తాము స్వాగతిస్తున్నామని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం జేఏసీ అధ్యక్షులు మహమ్మద్ కలీం తెలిపారు. ఈ మేరకు గురువారం మాయా బజారులో ఉన్న కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాగపూర్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన మోహన్ భగవత్ వివక్ష అనేది సమాజంలో కనిపించకుండా ఉందని, సామాజిక వ్యవస్థలో మన తోటి వారిని వెనుకే ఉంచామని ఆవేదన వ్యక్తంచేసినట్లు కలీం పేర్కొన్నారు. అలాగే వివక్ష అనేది 2వేల ఏళ్లుగా కొనసాగుతుందని, వారికి మనం సమానత్వం అందించే వరకు రిజర్వేషన్లు అవసరమన్నారు. రిజర్వేషన్లే కాకుండా సామాజికంగా వివక్షకు గురవుతున్న అనేక అంశాలుపై ఆర్ఎస్ఎస్ దృష్టి సారించాలని, నేటికీ కూడా అనేకచోట్ల రెండు గ్లాసులు, రెండు మంచినీటి కుండలు ముఖ్యంగా పాఠశాలలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉందన్నారు. బాల్య దశలోనే పాఠశాలలో విద్యార్థులు అనేక వివక్షలకు గురవుతున్నారని, విద్యార్థులందరూ ఒకే కుండలో నీటిని తాగొచ్చని, అలా కాకుండా వివక్ష చూపితే శిక్షార్హులు అవుతారని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఉత్తర్వులు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ప్రతిరోజు దేశంలో వివక్షకు గురవుతున్న ఘటనలు ఎన్నో జరుగుతున్నాయని, వాటి నివారణకు ఆర్ఎస్ఎస్ మాటల ద్వారా కాకుండా చేతల ద్వారా చేసి చూపిస్తే తాము సంతోషిస్తామని హితవుపలికారు.

**NOTICE**

**In the Hon'ble Court of the XII Addl. District judge at Vijayawada**
**M.V.O.P No: 175/2023**
**Between:-**
**Gandham jyothi and others ....Petitioners**
**And**
**Mandava Jaya Kumar & others ....Respondents**
**To,**
**2 nd Respondent : Manchala Kondala Rao, S/o Siva Nageswara Rao, Hindu, aged 23 years, driver of Bolero car bearing Registration No. AP 16 CU 3444,residing at Door.No. 1-66I, Bhagath Singh Nagar, Mangalagiri, Guntur District.**
**The petitioner filed the above Petition against you and others for compensation for the injuries sustained by him in a Motor Vehicle Accident and the said petition was posted to 11-09-2023 for your appearance. You have to attend at 10-30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte**
**(By Order of the Court)**
**Ch.Ajay Kumar,**
**Advocate**
**Suryaraopet,Vijayawada-2.**
**Vijayawada,**
**Dt. 05-09-2023.**

# విశాలాంధ్ర పల్నాడు జిల్లా

## టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

**విశాలాంధ్ర-దుర్గి :** మండల పరిధిలోని కాకిరాల పంచాయతీ శివారు మించాలపాడు చెందిన 15 మహిళా కుటుంబాలు టీడీపీ వీడి వైసీపీలోకి చేరారు. మాచర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వారు గురువారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**విశాలాంధ్ర-పెదకూరపాడు :** మండల పరిధిలోని బలుసుపాడు గ్రామంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు నుదురుపాటి శేషగిరి శర్మ పాల్గొని శ్రీకృష్ణ విగ్రహానికి నిర్వహించి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అనంతరం ఉట్టిని ఏర్పాటు చేసి భక్తులచే ఉట్టిని కొట్టారు. వివిధ వేషాదారులతో చిన్నారులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వందలాదిగా పాల్గొని శ్రీకృష్ణ భగవాన్‌కు పాత్రులయ్యారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల కీలక పాత్ర

**విశాలాంధ్ర-ఈపూరు :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈపూరు ఎస్సై మహ్మద్ ఫిరోజ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని బొగ్గరం గ్రామంలో గురువారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే కొండ్రముట్ల జంక్షన్, అంగలూరు, బొమ్మరాజుపల్లి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మండలంలోని పలు గ్రామాలలో ముఖ్యమైన కూడళ్లలో త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారని అన్నారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనాలను నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితులలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా సీసీ కెమెరాలు ఉపయోగడతాయన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-వినుకొండ:** స్థానిక కొత్తపేటలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో బ్యాంకు 118వ వ్యవస్థాపక దినోత్సవం మరియు వినుకొండ బ్రాంచ్ 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బ్రాంచ్ ల్యాండ్ లార్డ్ అన్నప్రగడ. సూర్య ప్రకాష్ రావు, బ్రాంచ్ మేనేజర్ యర్రబోలు సుధాకర్ రెడ్డి పాల్గొని సిబ్బంది ఏర్పాటుచేసిన కేక్ కట్ చేశారు. మేనేజర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులు శ్రేయస్సు మా బ్యాంకు శ్రేయస్సు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు లాయర్ సైదారావు. ఎల్. అంజిరెడ్డి వి.లింగమూర్తి జాస్తి వెంకట్రావు, అసిస్టెంట్ మేనేజర్ కే భారత్ వై.సుధీర్, ఎం.జవహర్ బాబు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గోడ ప్రతుల ఆవిష్కరణ

**విశాలాంధ్ర-వినుకొండ:** వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం పునఃనిర్మాణ శంకుస్థాపన ఆహ్వాన పత్రాలను వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు ఆవిష్కరించారు. వినుకొండ ఘాట్ రోడ్డు వద్ద వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణ శంకుస్థాపన శుక్రవారం 8వ తేదీన రేపు జరగనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం గౌరవాధ్యక్షులు పెండేలా పుల్లారావు, అధ్యక్షులు పులిపాటి రామారావు, సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. జాజుల మాల్యాద్రి గంధం బాల్రెడ్డి దండు చెన్నయ్య మొలక రామ తులసి రెడ్డి గజవల్లి పవన్ తేలకపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన నిర్మలా విద్యార్థి

**విశాలాంధ్ర-వినుకొండ:** ఆగష్టు 31న గుంటూరులోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో నిర్మలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎం.శివపార్వతి 9వ తరగతి, 300 మీటర్లలో రెండవస్థానాన్ని,100 మీటర్లలో మూడవస్థానాన్ని గెలుచుకున్నది. వెంకటరెడ్డి 7వ తరగతి 60 మీటర్లలో మూడవస్థానాన్ని గెలుచుకున్నాడు. టి వైష్ణవి 600 మీటర్లలో మూడవస్థానాన్ని గెలుచుకుంది. ఎం.శివపార్వతి సెప్టెంబర్ 20 నుండి 23 వరకు ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి ఎంపికైందని సూపరిండెంట్ సిస్టర్ క్యాస్పర్, ప్రిన్సిపల్ సిస్టర్ రాణి గోవింద, సిస్టర్ చిన్నీ గుండపురెడ్డి, సిస్టర్ బెనెడిక్ట తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అథ్లెటిక్ కోచ్ డి.అశోక్ పీఈటీలు శ్రీను, జోనానాయక్, వంశీ, సైదమ్మ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని క్రీడాకారిణిని అభినందించారు.

## తండాలో ఎస్టీ కమిషన్ సభ్యుడు పర్యటన

**విశాలాంధ్ర-వెల్దుర్తి:** మండల పరిధిలోని వజ్రాలపాడు తండా గ్రామంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీలకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సుగాలి చెంచు గృహాలను పరిశీలించి నీటి విద్యుత్ స్మశాన వాటిక లాంటి వసతులు పై ఆరా తీశారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న రెవిన్యూ అధికారులు గ్రామానికి స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించి వెంటనే మంజూరు చేశారు. నీటి విద్యుత్ ఉపాధి పనుల సమస్యను నెలలోగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గిరిజన నాయకులు ఇస్లావత్ హనుమంతు నాయక్, అంజి నాయక్, రేఖా నాయక్, ఎంపీడీవో ప్రసాదరావు, ఏఈ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ.95వేలు

**విశాలాంధ్ర-రెంటచింతల:** సత్రశాల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు చైర్మన్ బ్రహ్మారెడ్డి తెలిపారు. తొలి ఏకాదశి ఆదాయం రూ.43,591లు, మార్చి నుండి సెప్టెంబరు వరకు రూ 61,136 దేవదాయశాఖకు జమైనట్లు వెల్లడించారు. రెంటచింతల శివాలయం ఆదాయం రూ. 22,270లు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఇన్స్పెక్టర్ లీలావతి, ఈఓ రామిరెడ్డి పలువురు పూజారులు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మరోసారి రోడ్డెక్కనున్న అగ్రిగోల్డ్ బాధితులు

**విశాలాంధ్ర-ఈపూరు :** ఆంధ్రప్రదేశ్‌లో అగ్రిగోల్డ్ బాధితులు మరొసారి రోడ్డెక్కుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఈ నెల 15న అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంఖారావ దీక్ష చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం మండలాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అగ్రిగోల్డ్ ఖాతాదారులు చెమటోడ్చి పొదుపు చేసుకున్న నగదుతో యాజమాన్యం వేల కోట్ల ఆస్తులు పెంచుకుని జలసాలు చేస్తున్నారని, దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాలలో అగ్రి గోల్డ్ సమస్య ఉందని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లను వడ్డీతో సహా చెల్లించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, మూడున్నర లక్షల మందికి కేవలం రూ.96 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి మధుసూధన్‌రావు అన్నారు. ఈ నెల 15న విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ దీక్ష జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన ఈపూరు, ముప్పాళ్ల పలు గ్రామాలలో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూధనరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయని, అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా నేటికి హామీలు నెరవేర్చలేదన్నారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్ మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో అగ్రిగోల్డ్ బాధితులు సుమారు 600 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, వీరి కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో బాధితుల తరుపున వీధిపోరాటాలు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆందోళన నిర్వహించిన వైసీపీ ప్రభుత్వా నికి చీమకుట్టినట్లు లేదన్నారు. ఏలూరు స్పెషల్ కోర్టులో ఉన్న ఇతర బాధ్యతలను తొలగించి అగ్రిగోల్డ్ కేసును మాత్రమే ఉంచి రోజు వారి విచారణ జరిపించాలని, లక్షలాది మంది జీవితాలతో ముడిపడి ఉన్న అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారుల కేసు పరిష్కారంలో రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం కూడా మానవతా దృక్పదంతో జోక్యం చేసుకుని న్యాయం జరిపించాలన్నారు. విజయవాడలో జరిగే బహిరంగ సభ, ప్రదర్శనలో ఈపూరు మండలం నుంచి అగ్రిగోల్డ్ బాధితులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఈపూరు మండల సీపీఐ కార్యదర్శి ఊట్ల రామారావు, బొల్లాపల్లి కార్యదర్శి పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, సీపీఐ సీనియర్ నాయకులు సూరి అప్పారావు, చిలకబత్తిన సత్యానందం, కొప్పెరపు మల్లిఖార్జున, అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరిని కలిసిన హెమనాయక్

**విశాలాంధ్ర-వినుకొండ:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో బొల్లాపల్లి మండలం నెహ్రూ నగర్ తండా వాసి ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో మెడికల్ డిపార్ట్మెంట్లో రీజినల్ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డాక్టర్ వడితే హేమ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు అలోకం సుధాకర్ బాబు, ఉపాధ్యక్షులు వేయడం రమేష్, నెహ్రూ నగర్ తండా బూతు కన్వీనర్ ఒడితే స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

## ఐటీఐల్లో నాలుగో విడత అడ్మిషన్లకు ఆహ్వానం

**విశాలాంధ్ర-మాచర్ల :** 2023-24వ సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో 4వ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు కోరనున్నట్టు పల్నాడు జిల్లా కన్వీనర్ ఆర్ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ఎస్వి ప్రసాద్ బాబు కోరారు. గురువారం ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ధృవపత్రాలతో ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మాచర్ల ప్రభుత్వ ఐటిఐలో డీజిల్ మెకానిక్(సంవత్సరం కోర్సు), వెల్డర్ సీట్లు మాత్రమే ఖాళీలు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 20న తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో ధృవీకరించు కోవాల్సి ఉంటుందని, 22వ తేదీన ప్రభుత్వ ఐటిఐ అభ్యర్థులకు, 23న పల్నాడు జిల్లా ప్రైవేటు ఐటిఐ అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**విశాలాంధ్ర-శావల్యాపురం:** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మండలంలోని వేల్పూరు శ్రీకృష్ణుని దేవాలయంలో శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారికి పాలాభిషేకాలు నిర్వహించి పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ఆవరణలో మహిళలు పొంగలి వండి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకొన్నారు. అనంతరం శ్రీకృష్ణ కమిటీ సభ్యులు బారి కేక్ ని కోసి భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను విద్యుద్దీపాల వెలుతురులో గ్రామపురవీధులలో ఊరేగిస్తూ అంగరంగ వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. రాత్రి దేవాలయంలో భక్తులు భజనలు చేశారు.

**విశాలాంధ్ర-రెంటచింతల:** రెంటచింతలలో గురువారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రామకృష్ణ సేవామండలి ఆధ్వర్యంలో జరిగిన చిన్నారులు శ్రీకృష్ణుడు వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. ఉట్టి కొట్టారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి శ్రీకృష్ణుడి దేవాలయంలో జరిగిన ఉత్సవాలలో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విజేతలకు గుంటర కాశిరెడ్డి ఆధ్వర్యంలో బహుమతి అందజేశారు.

**విశాలాంధ్ర-దుర్గి:** మండల కేంద్రమైన దుర్గి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం నందు యాదవుల బజారులో శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్ద కాపు కటకం కోటయ్య ఆధ్వర్యంలో ఊట్లు కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ఊట్లు కొట్టేందుకు యాదవులను బ్యాండ్ మేళ్ళాలతో ఊట్ల స్తంభాల ప్రదేశానికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆలయం ఎదురుగా ఉన్న ఊట్ల స్తంభాల సెంటర్లో ఆచారం ప్రకారం యాదవులు ఊట్లు కొట్టే కార్యక్రమాన్ని జరిపారు. ఊట్ల స్తంభాల సెంటర్‌కు పిల్లలు, పెద్దలు సైతం చేరుకుని ఊట్లు కొట్టే కార్యక్రమాన్ని వీక్షించారు. అదేవిధంగా యాదవ్ యూత్ ఆధ్వర్యంలో 3వ వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక మండపంలో చిన్నికృష్ణుని ప్రతిమను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి

**విశాలాంధ్ర-తాడేపల్లి :** ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి మహానాడు 18,19వ రోడ్డులో శ్రీ నంద కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. కృష్ణాష్టమి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం 6వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ దానబోయిన సుందరరావు యాదవ్, మాజీ కౌన్సిలర్ చిన్న పోతుల చిన్నా, మండవ గోపాలరావు, ఇట్టా భాస్కర్, అన్నెం కుసుమ, మాలిక, గరిక పండు, సైదా, గాజుల శ్రీను, అంజిరెడ్డి, పెదసింగ్ శ్రీను, శ్రీ నంద కృష్ణ సేవా సమితి సభ్యులు సంక్రాంతి అశోక్, కోలగోర్ల తిరుపతయ్య, చింతమయ్యా నారాయణ, వెంపలాకుల శ్రీను, గిద్దా నారాయణ, వెంకటేశ్వర్లు, సంక్రాంతి వెంకటేశ్వర్లు, వేల్పుల తిరుపతయ్య, కోల గోర్ల నారాయణ, చింత ఆనంద్, ఏ.బాలకృష్ణ, సంక్రాంతి వెంకటపతి, సంక్రాంతి సీతారామయ్య పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరి

**విశాలాంధ్ర-శావల్యాపురం:** సంప్రదాయ ఆహార ధాన్యాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు,వృద్ధులు తీసుకోవడం ఎంతో ఉపయోగకరమని ఎంపిడివో పేరుమీన శీతారామయ్య అన్నారు. పౌష్టికాహార మాసోత్సవా లలో భాగంగా మండలంలోని కనమ ర్లపూడి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు, వృద్ధులు, చిన్నారులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాలు ఉన్న ఆహారం తినడం ద్వారా రక్తహీనత, చిన్నారులలో ఎదుగుదల సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ప్రధానంగా గర్భిణులు పౌష్టికా హారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన శిశువులు జన్మనిస్తారన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు గల ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కుప్పం శ్రీలత మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పౌష్టికాహారం తీసుకోవాలని, పిండి, కొవ్వు, మాంసకృతులు కలిగిన ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహార ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో సర్పంచ్ తన్నీరు భారతి, వైద్యాధికారి వేమూరి వెంకట భాస్కర్, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరికొండపాలెం తండాలో 'నా మట్టి-నా దేశం'

**విశాలాంధ్ర-బొల్లాపల్లి :** బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు గురువారం మండలంలోని సరికొండపాలెం తండాలో నా మట్టి-నా దేశం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మేడం రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, అలాగే దేశ భద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన జవానులను స్మరించుకుంటూ వారు పుట్టిన గడ్డ నుంచి మట్టిని స్వీకరించి దేశ రాజధాని ఢిల్లీలోని అమరవీరుల స్మృతివనానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 వరకు వారికి మేరి మాటి-మేరి దేశీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బొల్లాపల్లి మండలం నెహ్రూనగర్ తండా గ్రామానికి చెందిన మెడికల్ రీజినల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న హేమానాయక్ మర్యాదపూర్వకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని విజయవాడలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి వీరయ్య, శావల్యాపురం మండల అధ్యక్షులు పేరయ్య, బూత్ కన్వీనర్ రాము నాయక్, ఒడితే స్వామి నాయక్, పల్నాడు జిల్లా అధ్యక్షులు సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**విశాలాంధ్ర-వినుకొండ:** పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో వేంచేసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయమునందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం ఏడు గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానంలోని వేదపండితులు చేత విశేష అభిషేక కార్యక్రమంలో జరిగినవి అనంతరం వేణుగోపాలస్వామి మూల విరాట్ కి వెండి తొడుపుని చేయించిన దాత ప్రముఖ సివిల్ ఇంజనీర్ బిల్డర్ పిట్టముసుల లింగ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు లోక కళ్యాణార్థం ఆలయ ప్రాంగణంలో హోమ కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం జరిగినది కనపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగినది

## శ్రీ కృష్ణ భగవానునికి పురందేశ్వరి పూజలు

**విశాలాంధ్ర-మంగళగిరి :** మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలోని భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరమునకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా బాబా వారికి మందిర ఆవరణలో గల శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి గోశాలలో గోపూజ కార్యక్రమంలో పాల్గొని గోవులకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరు నాగభూషణం, గుంటూరు జిల్లా పార్లమెంట్ బీజేపీ అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ, మండల జిల్లా స్థాయి బీజేపీ నాయకులు, ఆలయ కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తమ భూమి ఇప్పించాలని తహశీల్దార్‌కు గిరిజనుల వినతి

**విశాలాంధ్ర-బెల్లంకొండ :** గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని అర్హులమైన మాకు ఇప్పించాలని మాచాయపాలెం గ్రామానికి చెందిన ఎస్టీ గిరిజనులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ బి.నిర్మలకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పల్నాడు జిల్లా యువజన అధ్యక్షులు రవినాయక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంజి నాయక్ మాట్లాడుతూ గడిచిన కొద్దిరోజుల క్రితం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని స్పందన కార్యక్రమంలో మాచాయపాలెం గ్రామానికి చెందిన కొందరు గిరిజనులు చుట్టు బండ సమీపంలోని కోనంకి బీట్ పరిధిలోని కంపార్టుమెంటు 105లో గత 35 సంవత్సరాలుగా 26 మంది గిరిజనులు 26 ఎకరాలలో అటవి భూమిలో రాళ్లు, రప్పలు ఏరివేసి సాగుకు అనుకూలంగా మార్చుకుని పర్షాధారంగా పంటలను సాగుచేసుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో చంద్రాజుపాలెం, కందిపాడు గ్రామాలకు చెందిన ఎస్టీ కులానికి చెందిన చెంచులు, ఎరుకల కులానికి చెందిన వారు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమిలో పంటలను వేసుకోనీయకుండా దౌర్జన్యం చేసి మాపై దాడి చేయడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, ఆ భూముల వివరాలను ఆల్ ఇండియా బంజారా సంఘం ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ భూమిలోకి ఎవరిని వెళ్ళనీయకుండా సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారిని గుర్తించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంపై తహశీల్దార్‌ను వివరణ కోరగా పైన తెలిపిన భూమిలోకి ఎవరిని వెళ్ళనీయకుండా చూడాలని తహశీల్దార్ స్థానిక పోలీసుస్టేషన్‌కు లెటర్ పంపించినట్లు ఆమె తెలిపారు.


**మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

I.P.No.21/2022

దూదేకుల సుభాని - పిటీషనరు

మరియు

1. నూతలపాటి వెంకట్రాపు నాయుడు వగైరాలు - రెస్పాండెంట్లు

4వ రెస్పాండెంటు : పి. సుబ్బారావు, ఆక్స్‌ఫర్డు అపార్ట్‌మెంట్సు, జానపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం.

పై కేసులో పిటీషనరు, పిటిషను పరిహారములను కోరుతూ మీపై కేసు దాఖలు చేసినాడు. సదరు కేసు వాయిదా 11-09-2023న కలదు. మీరు పై కోర్టులో ఉదయం 10.30గంటలకు స్వయంగాగాని, వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు ఆర్డరు ప్రకారము)

గురజాల, 3-9-2023

డి. చెన్నయ్య, అడ్వకేటు పిడుగురాళ్ళ, సెల్ : 9440214833


## చలో విజయవాడ జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-గురజాల:** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని, వారి డబ్బులను వారికి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించదలచిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులు సంస్థలో కట్టిన ప్రతి రూపాయి తిరిగి తీసుకొనుటకు ఈ నెల 15వ తేదిన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ప్రదర్శనగా వెళ్లి జింఖానా గ్రౌండ్‌లో అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ దీక్ష నిర్వహిస్తారని హుస్సేన్ తెలిపారు. నియోజకవర్గంలో బాధితులందరు ఈ దీక్షకు వచ్చి జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె మధు అన్నారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు జక్కా శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూకాల్లో వ్యత్యాసాలు లేకుండా చూడాలి

**విశాలాంధ్ర-శావల్యాపురం:** దుకాణదారులు కొలతలు, తూకాలలో వ్యత్యాసాలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని తూనికలు, కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ దేసినేని శివశంకర్ అన్నారు. శావల్యాపురం సెంటర్లోని మన గ్రోమోర్ కేంద్రాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రోమోర్ కేంద్రంలోని ఎరువులను కాటా వేసి తూకాలను పరిశీలించారు. శివశంకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున సాదారణ తనిఖీలలో భాగంగా గ్రోమోర్ కేంద్రాలు, షాపులను తనిఖీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దుకాణదారులు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, కాటాలను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని, సకాలంలో స్టాంపింగ్ చేయించుకోవాలని తెలిపారు. గ్రోమోర్ కేంద్రాలలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించాలని, కొన్న ప్రతి వస్తువుకు బిల్లులు ఇవ్వాలని తెలిపారు. తూనికలు, కొలతలలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## ఐటీఐల్లో 4వ విడత అడ్మిషన్లకు ఆహ్వానం

**విశాలాంధ్ర-మాచర్ల:** 2023-24వ సంవత్సరానికి గాను ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐలలో 4వ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు కోరనున్నట్టు పల్నాడు జిల్లా కన్వీనర్ ఆర్.ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు కోరారు. గురువారం ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ధృవపత్రాలతో ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మాచర్ల ప్రభుత్వ ఐటిఐ లో డీజిల్ మెకానిక్(సంవత్సరం కోర్సు),వెల్డర్ సీట్లు మాత్రమే ఖాళీలు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 20న తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో ధృవీకరించుకోవాల్సి ఉంటుందని, 22వ తేదీన ప్రభుత్వ ఐటిఐ అభ్యర్థులకు, 23న పల్నాడు జిల్లా ప్రైవేటు ఐటిఐ అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వాహనాల రద్దీతో ప్రజల ఇక్కట్లు

**విశాలాంధ్ర-పెదకూరపాడు:** మండల కేంద్రంలో వాహన రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డుపై పార్కింగ్ చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను స్థానిక ప్రజలు కోరారు. మండల కేంద్రంలోని ప్రియా హెూటల్ సెంటర్ ఎదురు లగడపాడు రోడ్డు సమీపంలో ఉదయం, సాయంకాలం వేళల్లో నిత్యం రద్దీ ఉంటుందని ప్రజలు తెలిపారు. ట్రాఫిక్ సమస్యను అరికట్టేందుకు ఉదయం సాయంకాలం వేళల్లో కచేరి సెంటర్ ఫ్రీ హెూటల్ సెంటర్లో, ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరారు.

## పొందుగలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**విశాలాంధ్ర-అమరావతి :** మండలంలోని మల్లాది శివారు పొందుగల గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా గురువారం జరిగాయి. గాయత్రీ తీర్థం, శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభాకలశయాత్రలో పాల్గొని శ్రీ రాజసూయ మహాయజ్ఞంలో పాల్గొన్నారు. కృష్ణుని బోధనలు మానవ కళ్యాణానికి ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**విశాలాంధ్ర-తాడేపల్లి:** పెనుమాక గ్రామం ద్వారకా నగర్ లోని శ్రీ కృష్ణ మందిరంలో గురువారం శ్రీ కృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు అమరా సుబ్బారావు, ఆరుద్ర భూలక్ష్మి, బొర్రా కృష్ణ వందన, కారంపూడి అంకమ్మరావు, పఠాన్ జానీ ఖాన్, తెనాలి మాణిక్యం, నెమలికంటి అనూష,ఈపూరి కోటయ్య(బాబు), తదితరులు పాల్గొన్నారు. శ్రీ కృష్ణ యాదవ్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

**O.A. No. 330 / 2022**

Between :
Union Bank of India(Previously Andhra Bank), Narasaraopet Branch, Rep. by its Chief Manager, Off.: Arundelpet, Narasaraopet. ...APPLICANT
AND
M/s Srinivasa Dall Producers and two others ...DEFENDANTS

To:
D-1:M/s Srinivasa Dall Producers beeing a Prop. Concern Rep. by its Prop. Tavva Venkata Subba Rao, S/o.Seetha Ramaiah.
D-2:Tavva Venkata Subba Rao, S/o Seetha Ramaiah.
D-3:Tavva Subbaratnam, W/o. Late Seetha Ramaiah. All are R/o.D.No.7-9-9/A, Kakumanuvari Street, Narasaraopet, Guntur Dt-522601, Presently Palnadu Dist.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
iii) You are strained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the tribunal.
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit of each sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
vi) You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 10-10-2023 at 10.30 a.m. failing the applicant shall be heard and decided in your absence

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

## సైన్స్‌పై ఆశాస్త్రీయ భావాల దాడి

విశాలాంధ్ర - చీరాల : గత కొన్ని సంవత్సరాలుగా భారత రాజ్యాంగ లక్షణాలపై, సైన్స్ పై విపరీతమైన ఆశాస్త్రీయ,అభివృద్ధి నిరోధక భావాల దాడి జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. గురువారం చీరాల గడియార స్తంభంసెంటర్లో సెప్టెంబర్ 9,10 తేదీలలో జరిగే జనవిజ్ఞాన వేదిక మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ సైన్స్ పై అధికారవర్గాల నుంచి,విద్యా కేంద్రాలనుంచి దాడులు జరగడం ఆందోళనకరమని చంద్రాయన్, ఆదిత్య, వంటి సైన్స్ విజయలపై మత ఛాందస దాడి పరకష్ట అన్నారు.ఈ నేపద్యంలో జరిగే జనవిజ్ఞాన వేదిక 17వ మహాసభలు శాస్త్రీయ వెలుగు ప్రసారింప జేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గాదె హరిహరరావు,నాగ విరాభద్రాచారి, జ్యోతి రమేష్ బాబు, నాగేశ్వరరావు, రామచంద్రరావు, ప్రశాంత్, విజయ బాబు, కొమ్మినేని రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పలుగ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు.కృష్ణాష్టమి పర్వదిన పురస్కరించుకుని నక్కబొక్కలపాడు, ముక్తేశ్వరం, ఎస్ఎల్ గుడిపాడు, మల్లయ్య పాలెం, కొప్పరపాలెం, సూరేపల్లి తదితర గ్రామాల్లో కృష్ణుడి విగ్రహాల ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు.చిన్నారులు వేసిన శ్రీకృష్ణుడు గోపికల వేషధారణ ఆకట్టుకోగా యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టేందుకు పోటీపడి రంగులు జల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు.ఉట్టి కోట్టిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు.

## పింఛన్లతో ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అవ్వ, తాతలకు,అక్క, చెల్లెమ్మలకు పింఛన్లు అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా ఏర్పడుతుందని చీరాల నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక ఎన్.ఆర్.అండ్.పీ.ఎం. హైస్కూల్‌లో ఉన్న ఓపెన్ ఎయిర్ థియేటర్ లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరు అయిన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, కమిషనర్ రామచంద్రారెడ్డి, అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు అండగా టీడీపీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశంపార్టీ ముస్లింలకు అండగా ఉంటుందని చీరాల నియోజకవర్గ తెదేపా పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతాని ఉమా మహేశ్వరరావు అన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో వివిధ పథకాలను అందించి వారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. రంజాన్‌తోఫా అందించడంతోపాటు ఆర్థికంగా బలపడటానికి వివిధ పథకాలు అమలు చేసిన ఘనత తెదేపాదే అన్నారు.నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసి తెదేపాను బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ యాసిన్,షేక్ మజ్ను,షేక్ మొహిద్దీన్,షేక్ ఆసిఫ్,షేక్ గౌస్,తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు

విశాలాంధ్ర-జె.పంగులూరు/అద్దంకి: జలజీవన్ మిషన్ పథకం ద్వారా జగనన్న లేఅవుట్‌ల నందు ఇంటింటికి త్రాగునీరు అందించనున్నట్లు శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య తెలిపారు. గురువారం జె,పంగులూరు జగనన్న లేఅవుట్ నందు జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ 77.80లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి కృష్ణచైతన్య శంఖుస్థాపన చేశారు.జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు కృష్ణచైతన్య తెలిపారు.

## ప్రైవేటు కార్యక్రమంలో కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంలోని కూకట్ల కన్వెన్షన్ నందు గురువారం జరిగిన జెట్టిబోయిన వారి నిశ్చయ తాంబూల వేడుకకు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరై కాబోయే నూతన వధూవరులు వెంకట అశ్మిత,సాయి రామకృష్ణలను ఆశీర్వదించారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీపై ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గన్నవరం గ్రామంలో టీడీపీ నాయకులు భవిష్యత్తు గ్యారెంటీపై ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో చేర్చిన పథకాల గురించి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి,గ్రామపార్టీ అధ్యక్షులు ప్రత్తిపాటి రాజేష్ ,వాణిజ్య విభాగము పత్తిపాటి వేణు,బూతు ఏజెంట్ చెరుకూరి సురేంద్ర, పి.జి.ఏజెంట్ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అక్రమగా వినియోగిస్తే చర్యలు

విశాలాంధ్ర-పర్చూరు: విద్యుత్ అక్రమంగా వాడితే చర్యలు ఉంటాయని విద్యుత్ ఏడీఈ రమేష్‌బాబు తెలిపారు. గురువారం ఒంగోలు, చీరాల నుండి వచ్చిన విద్యుత్ ప్రత్యేక బృందాలు విద్యుత్ మీటర్లను తనిఖీలు చేశారు. మీటర్ల వద్ద తనిఖీలు చేసి అక్రమ విద్యుత్ వినియోగంపై కేసులు నమోదు చేశారు. జరిమానాలు విధించారు.

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని గ్రామాల్లో గురువారం విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.విజిలెన్స్ డిఇఇ పి.వి.ఆర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా మొత్తం 42 బృందాలుగా అధికారులు ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి అదనపు లోడు వాడుతున్నట్లుగా 108 విధ్యుత్ సర్వీసులను గుర్తించారు.వీరికి అపరాద రుసుముగా రూ.4.73 లక్షలు విధించారు.ఎక్కడ విద్యుత్ చౌర్యం గుర్తించినా వెంటనే 08331024029, 08331021847 నంబర్‌లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యముగా ఉంచుతామని తెలియజేశారు.

# అర్జీలు పారదర్శకంగా విచారణ: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఓటర్లు తొలగింపులపై వచ్చిన అర్జీలు పారదర్శకంగా విచారించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జె.పంగులూరు మండలం కొండమూరు గ్రామంలో గురువారం మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల తొలగింపులపై జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటి ఇంటికి వెళ్లి విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమూరు గ్రామంలో ఓటర్లు విచారణ సంతృప్తికరం చేశారన్నారు. గ్రామాల్లో మరణించిన ఓటర్లు ఎప్పుడు మరణించారు వారికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయనే విషయాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెన్షన్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పంటసాగు కార్డులు ఉన్న వారికి వ్యవసాయ పంట రుణాలు వస్తున్నాయా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి ఉమాదేవి, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, తహసీల్దార్ జయమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఓటర్ల పేర్లు పునఃపరిశీలన విచారణ పూర్తి**

ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓటర్ల పేర్లను పునః పరిశీలన విచారణ ప్రక్రియ పూర్తయ్యిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో గురువారం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి పక్కాగా ఓటర్ల జాబితా రూపొందిస్తున్నామని చెప్పారు.గత ఏడాది జనవరి 6వ తేదీ నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఓటర్ల జాబితా నుంచి 57,302 మంది ఓటర్లను తొలగించామన్నారు.ఎన్నికల కమీషన్ ఆదేశాలతో పక్కగా మరోసారి పరిశీలన,క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ చేపట్టామన్నారు.మృతులు,శాశ్వత వలసలు,ఇతర కారణాలతో నిబంధనల ప్రకారమే ఓట్ల జాబితా నుంచి ఓటర్లను తొలగించిన విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఆయన వివరించారు.తొలగించిన ఓట్లలో 68 దరఖాస్తులు మాత్రమే తప్పుగా నమోదయ్యాయన్నారు.అలాగే 55 దరఖాస్తులు నిబంధనల ప్రకారం సరైన పద్ధతిలో దరఖాస్తుల నమోదు జరగలేదన్నారు. మిగిలినవన్నీ నిబంధనలననుసరించి పక్కాగా తొలగించినవేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఓటరు వివరాలు, దరఖాస్తులో పొందుపరచిన ధృవీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించినట్లు తెలిపారు.క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన,విచారణ తదుపరి మృతులు,శాశ్వత వలసలు, తదితర కారణాలతో ఉన్నవారిని తొలగించామన్నారు. సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకతతో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో పొరపాట్లు, సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావచ్చన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిని కె.లక్ష్మీశివజ్యోతి,కలెక్టరేట్ ఏ.ఓ గోపాలకృష్ణ, బి.జే.పి నాయకుడు కె.కోటేశ్వరరావు, వై.సి.పి నాయకులు కె.వి. రామకృష్ణ, టి.డి.పి నాయకులు షేక్ ఎమ్.డి. గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి...అండగా ఉంటా

### వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని ఆదరిస్తే మరింతగా నా వంతు సాయంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టణంలోని 1వ వార్డు బేతని కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించి బాబు ష్యురిటీ- భవిష్యత్తు గ్యారెంటీ బాండ్ పత్రం అందజేశారు. వేగేశన మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా వేగేశన ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని తోబుట్టువుగా ఆదరించాలని కోరారు.టీడీపీ దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం విశేష కృషి చేస్తే దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి పథకాలు నిలిపేసి దళితులకు తీరని ద్రోహం చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దళిత వాడలలో సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా కొరకు పైప్ లైన్‌లు ఏర్పాటు చేసి అంబేద్కర్ భవన్ నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం భవనం నిర్వహణకు నిధులు ఇవ్వక మూలన పడేశారని విమర్శించారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా రంజక పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపాల శ్రీనివాసరావు, వార్డ్ ప్రెసిడెంట్ సోముల ప్రసాద్, నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, ఫరీద్ మస్తాన్, మందపాటి ఆంద్రేయ,బొడ్డు గోవిందు,కాలింత దిలీప్, పరిశా రమేష్ గౌడ,కొల్లూరి వెంకట్రావు,సూరగాని శేఖర్, ధారా అశోక్, అంకాల శ్రీను,కుట్టుబోయిన రమేష్ బాబు, రావుల వీరు బ్రంహం, మద్దాల ముసలయ్య, సూరగాని మురళి, తాహేర్, జోషి, యోనయోసోబు, మహిళా నాయకులు పల్లం సరోజిని, సుజాత,రాణి, వేమవరపు సుజాత,రుక్మిణి, నవనితం,రమాదేవి,రజనీ, మరియమ్మ, లక్ష్మి,కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## తరలిన కాంగ్రెస్ శ్రేణులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా యాత్రకు సంఘీ భావంగా బాపట్లలో కేంద్ర మాజీమంత్రి జెడీ శీలం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘీభావ యాత్రలో పాల్గొనడానికి చీరాల నుండి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిగా దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీనే దేశాన్ని,రాష్ట్రాన్ని కాపాడుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.ఇప్పటి భాజపా నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నదన్నారు. మణిపూర్ ఘటనలు ఇంతవరకు అదుపులోకి రాలేదన్నారు.ముక్కోణం పార్క్ సెంటర్లో ఉన్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో దేవరపల్లి రంగారావు, అరవింద్ పాల్గొన్నారు.

## దళితుల భూములు దళితులకే ఇవ్వండి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కూకట్లపల్లి గొర్రెపాడు గ్రామానికి చెందిన దళిత రైతులకు చెందిన భూములను దళితుడికే ఇచ్చి వారికి న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కట్ట శ్రీనివాసరావు కోరారు.గురువారం కూకట్లపల్లి గొర్రెపాడు భూముల విషయమై బల్లికురవ తాసిల్దార్ రవికుమార్‌ను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ప్రభుత్వం గతంలోని అసైన్మెంట్ డీకే పట్టాలు మంజూరు చేశారని,కొంతమంది పెత్తనదారులు దళితుల భూముల ఆక్రమించుకొని రెవెన్యూ రికార్డులు మార్చేసి భూములను అనుభవిస్తున్నారన్నారు. తక్షణమే దళితులకు న్యాయం చేయాలని ఆయన తాసిల్దార్ కోరారు.రైతుల పొలాలకు సంబంధించిన ఒరిజినల్ పట్టాలు,డాక్యుమెంట్స్ తీసుకువస్తే చట్టపరంగా విచారణ జరిపించి న్యాయం చేస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిల్ పోటీలకు జంగం సిద్ధార్ధ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ రూరల్ : గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గత నెల 31 తేదిన జరిగిన జిల్లా అథ్లెటిక్ మీట్‌లో బాపట్ల మండలం కొండుభొట్లపాలెం గ్రామానికి చెందిన జంగం సిద్ధార్థ పాల్గొని అండర్-20 విభాగంలో జావలిన్ త్రో,షాట్ పుట్ రెండు క్రీడల్లో ప్రధమ స్థానం సాధించాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు జంగం సిద్ధార్థను గురువారం అభినందించారు. ఈ నెల 21వ తేదీన ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిల్ పోటీలలో ప్రధమ స్థానంలో నిలిచి జిల్లాకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండుభొట్లపాలెం మాజీ సర్పంచ్ వైఎస్ఆర్ సిపి నాయకులు జంగం భాగ్యలక్ష్మి, రామారావు, పల్లప్రోలు శంకర్,మామిడాల ఆదిశేషు పెద్ది,హరిబాబు పర్వతిరెడ్డి శ్రీనివాసరావు ఉమ్మారెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి బ్రహ్మకపాలం ఏర్పాటు

విశాలాంధ్ర - వేమూరు : మండలంలోని కుచెల్లపాడు గ్రామంలో గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ పు:ననిర్మాణం గ్రామస్తులచే శరవేగంగా రాతితో నిర్మాణం జరుగు తుంది. రాతి కట్టడం పూర్తయిన పిదప ఆలయానికి బ్రహ్మకపాలం ఏర్పాటును గురువారం ఉదయం 11 గంటల 20 నిమిషాలకు ఆలయ అర్చకులు భక్తుల సమక్షంలో వైభోగంగా మంత్రోచ్చారణతో బ్రహ్మకపాలం ఏర్పాటు చేశారు.ఎంతో పురాతనమైన ఆలయం శిధిలావస్థకు చేరడంతో గ్రామస్తులు,సిద్ధి వినాయక విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ సౌజన్యంతో పునర్నిర్మాణానికి నడుంబిగించారు. అందులో భాగంగా రాతి కట్టడం పూర్తిచేసి బ్రహ్మకపాలం నిర్మించారు.అనంతరం ఆలయ శిఖరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ అర్చకులు నాగలింగం రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,ఆలయ కమిటీ కార్యదర్శి తాడికొండ సుధీర్ బాబు, ట్రెజరర్ సోమరవుతు రామకోటేశ్వరరావు,కమిటీ సభ్యులు విష్ణు మొలకల ఆంజనేయులు, తాడికొండ రవికిరణ్, తులసి భగవాన్, గోపాలరావు, గోపాలకృష్ణ, తులం రమేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - వేమూరు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ప్రభాకర్ రెడ్డి సూచించారు. వేమూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో గురువారం ఇంటింటా సర్వే నిర్వహించారు. కాలనీ వాసులుతో మాట్లాడి పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు.అదేవిధంగా గ్రామంలో బ్లీచింగ్ చల్లి పరిసరాల పరిశుభ్రతపై వివరాలు అందించారు. వారితోపాటు సబ్ డివిజనల్ మలేరియా అధికారి పున్నారెడ్డి, గ్రామ కార్యదర్శులు భూపతిరెడ్డి,నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం ఆశ వర్కర్‌లో ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తహశీల్దార్ నెహ్రూ బాబు,ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పల్లపట్ల ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమన్నారు.

# విశాలాంధ్ర బాపట్ల జిల్లా

## మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ అన్నసంతర్పణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని దర్శి పెద్దమస్తాన్ నగర్‌లో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో గురువారం అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు 2500 మంది భక్తులకు అన్నసంతర్పణ చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తోట మల్లీశ్వరి,దేవస్థాన కమిటీ సభ్యులు,తోట నారాయణ, పారే ధనుంజయ, శ్రీ కృష్ణ సర్వజన సేవా సమితి సభ్యులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అమానుల్లా మృతి బాధాకరం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని జమేదారుపేటకు చెందిన మాజీ సైనికుడు అమానుల్లా గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈ నేపథ్యంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు సభ్యులతో కలసి అమానుల్లా భౌతికయానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు హృదయ రాజు,సెక్రటరీ తోట దుర్గారావు,మాజీ సైనికులు సుంకర శేషగిరిరావు,జెట్టి జోసెఫ్, వల్లూరి భావన్నారాయణ, ముజఫర్, రాయపూడి శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్,కృష్ణా రావు,పోతురాజు రెడ్డి,పుట్ట ఆదిశేషరెడ్డి,కోకి ధర్మా రెడ్డి,శివ ప్రసాద్ తదతర మాజీ సైనికులు పాల్గొని నివాళులర్పించారు.

## పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కర్లపాలెం : పౌష్టికాహారం తీసుకోవటం వలన పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని మార్కెట్ యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డి తెలిపారు. కర్లపాలెంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవాలు జరిగాయి. సీడీపీవో శైలజ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, రక్తహీనతను అధిగమించేందుకు క్రమం తప్పకుండా పౌష్టికాహారంను తీసుకోవాలని సూచించారు. సంప్రదాయంగా తక్కువ ఖర్చులో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాల్లో అధికంగా ప్రొటీన్లు ఉంటాయన్నారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు, సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి, ఎంపీటీసీ షేక్ ఆసీఫ్ అలీ,హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోషియేస్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కోన రఘుపతి గురువారం శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ప్యాడిసన్‌పేట జగనన్న లేఅవుట్ వద్ద జాతీయ రహదారి పక్కన భవన ఏర్పాటుకు ఎమ్మెల్యే కోన 5 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. అసోషియేషన్ అధ్యక్షుడు బొద్దుకూరి ధనరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి దిక్సూచిలా వార్తా కథనాలు ప్రచురించాలని కోరారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు తెలియజేయాలని రాసే వ్యతిరేఖ కథనాలకు ఆలోచింపజేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్, టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ, అంటరానితన నిర్మూల పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ జి.చార్వాక, కర్లపాలెం ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాడా శ్రీనివాసరావు, ముప్పలనేని శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు మోదుగుల బసవపున్నారెడ్డి, మోపర్తి జాన్,బన్నారావూరి శ్రీనివాసరావు, తాతా జయప్రకాష్‌నారాయణ తదితరులున్నారు.

## బంగారం చోరీ కేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరుకు చెందిన జాగర్లమూడి లక్ష్మీనారాయణ ఇంటిలో గత నెల 29న జరిగిన బంగారం దొంగతనం కేసులో ముద్దాయిన గురువారం అరెస్ట్ చేశామని మార్టూరు సిఐ ఫిరోజ్‌తో కలిసి ఎస్సై ఎన్‌సీ ప్రసాద్ తెలిపారు. ఎస్సై కేసు వివరాలు తెలుపుతూ బాపట్ల డిఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సిఐ ఫిరోజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయి మండలంలోని చెన్నుభోట్లవారిపాలెంకు చెందిన మల్లాది ఈశ్వర్ కుమార్‌ను తిమ్మరాజుపాలెం వద్ద అరెస్ట్ చేశామని తెలిపారు. అతని వద్ద నుండి 8 సవర్ల బంగారాన్ని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచారు. కేసును వారంలోనే చేధించి ముద్దాయిన అరెస్ట్ చేసినందుకు డిఎస్పీ వెంకట్వేర్లు సిఐ ఫిరోజ్‌ను, ఎస్సై ఎన్‌సీ ప్రసాద్‌ను, సిబ్బందిని ప్రత్యేకముకంగా అభినందించారు.

## పోషకాహారాన్ని అందించాలి

విశాలాంధ్ర - వేటపాలెం : గర్భవతులకు బాలింతలకు అంగనవాడి కార్యకర్తలు క్రమం తప్పకుండా ఇంటి వద్దకు పోషకాహారాన్ని అందించాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కే.ఉమా పిలుపునిచ్చారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం పోషకాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యులు బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా చిన్నారులకు, గర్భవతులకు బాలింతలకు, పోషకాహారాన్ని అందించాలన్నారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి సిరి చందన రియల్ ఎస్టేట్ వారిచే బహు మతులను అందజేశారు. వేటపాలెం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు చిరుధాన్యాలతో తయారుచేసిన పదార్థాలను ఎగ్జిబిట్ చేశారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని రోటరీ చాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహన్‌రావు, కార్యదర్శి ఏవి సురేష్, చాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుగుణరావు, ఐసిడి ఎస్ సూపర్వైజర్ సబ్జా పుష్పవల్లి రోటరీ సభ్యులు బండారు రాజేష్,గౌరబత్తుని బాబురావు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలపై నిరంతర పోరాటం

విశాలాంధ్ర - చీరాల : చేనేత సమస్యలపై దశాబ్దాలుగా జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం పోరాడుతుందని జెసిఐ సంఘం రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ శీలం వెంకటేశ్వర్లు అన్నారు.తోటవారిపాలెం చేనేత ఐక్యవేదిక సంఘం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సమస్యలపై అనేక జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు,కలెక్టరేట్ల ముందు ధర్నాలు,ఏ.డి ఆఫీస్ ముందు ధర్నాలు వంటి అనేక ఉద్యమాలు చేపట్టామన్నారు.చేనేత సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల చేనేత ఐక్యవేదిక యొక్క జిల్లా కమిటీలు,నియోజకవర్గ కమిటీలు,రాష్ట్ర కార్యవర్గం కోర్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి 19 డిమాండ్లతో తీర్మానం చేసి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్‌కి,జౌళిశాఖ కమిషనర్ ఎం.నాయక్‌కి డిమాండ్లతో వినతి పత్రం అందజేస్తామన్నారు. చేనేత సమస్యలు నెలరోజుల్లో పరిష్కరించకపోతే చలో కమిషనరేట్‌కి పిలుపునిచ్చి, కమీషనరేట్‌ని ముట్టడిస్తామన్నారు.

## మామిడి రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - వేటపాలెం : రైతు భరోసా కేంద్రం పందిళ్ళపల్లిలో గురువారం మామిడి మీద యాజమాన్య చీడపీడల మీద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాట్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ ఓబయ్య మాట్లాడుతూ చీడపీడలను నివారించటానికి బార్డో మిశ్రమాన్ని మామిడి మొక్కలలో వినియోగించాలన్నారు. డాట్ సెంటర్ సైంటిస్ట్ సురేఖ మాట్లాడుతూ మామిడిలో ఎరువుల యాజమాన్యం,సస్యరక్షణ చర్యలు వివరిస్తూ ప్రతి పురుగు మందులో వేపనూనె కలుపుకొని పిచికారి చేసుకొనుట ద్వారా వివిధ రకాల పురుగుల గుడ్ల దశను నాశనం చేయొచ్చన్నారు. డిఆర్‌సిడిడి ఏ.విజయనిర్మల మాట్లాడుతూ సైపర్మేత్రిన్ ఉండే పురుగు మందులను మామిడిలో వాడొద్దని సూచించారు. ఉద్యానశాఖ ద్వారా అమలవుతున్న వివిధ రకాల పథకాలను వివరిస్తూ ముఖ్యంగా ప్యాక్‌హౌస్,యత్రీకరణ పథకంనందు తైవాన్ గన్‌ల 40 శాతం సబ్సిడితో లభ్యమవుతున్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హెచ్.ఓ. అలేఖ్య, ఎ.ఇ.పవన్ , ఏ.సి.ఈ.గోపి, ఆర్బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, వీ.హెచ్.ఏ.వి. ఏ.ఏ.ఎస్ రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పునఃనిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయండి

### - కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం పిలుపు



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర ఏడాది పూర్తైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి,ఏఐసీసీ అధికార ప్రతినిధి జేడి శీలం పాల్గొన్నారు. జేడీ శీలం మట్లాడుతూ రాహుల్ గాంధీ జూడోయాత్ర చేపట్టి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 400 కిలోమీటర్లు 12 రాష్ట్రాలు పాదయాత్ర చేశారన్నారు.7 జిల్లాలలో పార్టీ ఇంచార్జిలు నాయకులు ఎన్.ఎస్.యు.ఐ.యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాదయాత్ర చేశారన్నారు.రాహుల్ గాంధీ భారత్ జూడోయాత్ర మరలా తిరిగి మహారాష్ట్ర నుండి అరుణాచల్‌ప్రదేశ్ వరకు కొనసాగిస్తారన్నారు. భారత్ జూడోయాత్రలో నాయకులు,కార్యకర్తలు ఇన్చార్జిలతో విరామ సమయంలో కాంగ్రెస్ పార్టీని ఎలా అధికారంలోకి తీసుకురావాలని అంశాల మీద చర్చిస్తున్నారన్నారు. అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా విశాఖపట్నం స్టీల్ ప్లాంటు,పోలవరం ప్రాజెక్టు, వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తారన్నారు. అనంతరం బాపట్ల పట్టణం జీబిసి రోడ్డులోనీ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుండి జమ్ములపాలెం రోడ్‌లో గల అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఏడు నియోజక వర్గాల పార్టీ ఇంచార్జీలు, నాయకులు, బాపట్ల పట్టణ పార్టీ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు,యూత్ కాంగ్రెస్ నాయకుడు టి.సందీప్, తోట శివప్రసాద్ తాడికొండ వెంకటరమణ ఉన్నారు.

## డాక్యుమెంట్స్ పోయినవి

ఎండి షాజహాన్, తండ్రి ఎం.డి. అక్బర్ బాషా అను నేను రంగారెడ్డిజిల్లా, ఎల్‌బి నగర్, హైదరాబాద్ నివాసినైయున్నాను. **తేది : 25-8-2023 రోజున** చందోలు గ్రామం పిట్టలవానిపాలెం మండలం కొన్ని పనుల నిమిత్తం వచ్చినాను. అయితే చందోలు సెంటర్‌లో జిరాక్స్ కోసం వెళుతుండగా దస్తావేజులు పోయినవి. ఎంత వెతికననూ కనిపించలేదు. **డాక్యుమెంట్ నెం. 2493/ 2013, సర్వే నెంబరు : 701/7.** ఎవరికైనా దొరికినయెడల **సెల్ : 8247062515** నెంబర్‌కు తెలియజేయగలరు.